చీకటి పువ్వు

పి.ఎస్.నారాయణ



అర్ధరాత్రప్పుడు గేటు చప్పుడయితే — నిద్రపట్టక పడుకొని పుస్తకం చదువుకుంటున్న నేను ఆశ్చర్యపోయాను.

ఆ సమయంలో వస్తారనుకుంటున్న వాళ్ళు ఎవ్వరూ లేరు. మంచం మీద నుండి లేవకుండానే కిటికీ రెక్క తెరిచి తొంగి చూశాను.

రోడ్డు మీద గుడ్డి దీపపు వెలుగులో ఓ స్త్రీ గేటుముందు నిలబడి స్పష్టంగా కనబడింది.

"ఎవరూ?" అటువైపుకే వింతగా చూస్తూ అన్నాను.

"ఒక్కసారి తలుపు తీస్తారా?"

"ఎవరు కావాలి మీకు?"

"తలుపులు తీయండి — ప్లీజ్"!

నాకు చాలా ఆశ్చర్యమేసింది. లైటు వేసి టైం చూశాను. పన్నెండు దాటి పది నిముషాలైంది. ఇంట్లో ఎవ్వరూ లేరు. శ్రీమతి కొత్తగా తీసుకున్న ఈ అద్దె ఇంట్లో పాదాన్ని మోపనేలేదు. మొదటాట సినిమాచూసి, హోటల్లో భోజనం చేసి ఇంటికి వచ్చేటప్పటికే పది దాటింది. ఆపైన అన్నీ సర్దుకుని గేటుకు తాళం వేసేటప్పటికి పదకొండు. నిద్ర కోసం పుస్తక పఠనం చేస్తుంటే ఈ అగంతకురాలి ఆగమం...

అంతా కొత్త ప్రదేశం... కొత్త మనుష్యులు... ఎవ్వరో? ఏమిటో?... ఏవళైనా — ఆడ కూతురు అర్ధరాత్రి తలుపు తడుతుంటే — ఏం అవసరమొచ్చిందో... నిర్మొహమాటంగా వెళ్ళిపొమ్మనలేం గదా...

బయట లైటు వేశాను. టీపాయ్ మీద పెట్టిన గేటు తాళంచెవి తీసుకుని తలుపు తీశాను.

ఎదురుగ్గా గేటును ఆనుకొని నిలబడి వున్నది ఆమె. ఆమె చూపులు ఆత్రంగా వున్నాయి. ముప్ఫయి ఏళ్ళువుంటాయమో... ఎర్రగా బొద్దుగా వున్నది. నుదుట పెద్ద కుంకుమ బొట్టు నల్లంచు ఎర్రచీరలో ఆమె అంత గుడ్డి వెలుగులోనూ ధగధగ మెరిసిపోతున్నది.

ఆమెను అంతకు ముందు ఎక్కడా చూసిన గుర్తు రావడం లేదు.

తాళం తీశాను విచిత్రంగా ఆమెనే చూస్తూ.

"ఏమిటి సంగతి... ఎవరు కావాలి?"

గేటు తీసిన తరువాత ఆమె లోపలకు రెండడుగులు వేసి, "రామ్మూర్తిగారు పోయారు!" అన్నది తల వంచుకుని. ఆమె గొంతులో వణుకు, ఆమె ముఖంలో భయం— మా కారిడార్ లైటు వెలుగులో స్పష్టంగా కనబడుతున్నాయి.

"రామ్మూర్తిగారు ఎవరు?" నేను మరింత ఆశ్చర్యపోయిఅన్నాను.

"అదేవిటి మీకు తెలియదా?"

"నేను ఈ ఇంట్లోకి వచ్చి ఇంకా వారం కాలేదు... నాకు ఇక్కడెవ్వరూ పరిచయంలేదు!"

నేను సెంటర్‌కు కాస్త దూరమైనా విశాలంగా చుట్టూ ఖాళీ స్థలంలో వున్న ఈ ఇల్లు బాగా నచ్చడంతో అద్దెకు తీసుకుని చేరాను. చుట్టూ ఇళ్ళు వున్న మాట వాస్తవమే గానీ... ఇళ్ళ కంటే — ఖాళీ స్థలాలే ఎక్కువగా వున్నాయి... ఇంతటి ఆవరణలో ఇంతకుముందు అద్దెకున్న వాళ్ళు వేసిన పూలమొక్కలు నన్ను ఎంతగానో ఆకర్షించినాయి... అందునా పూల మొక్కలంటే నా శ్రీమతికి మహా ప్రీతి...

"మీ పక్కింట్లో ఆయనండి!...

"ఆ ఇంట్లో ఇంకెవ్వరూ లేరా!"

"ఇంటివారు ఊరికి వెళ్ళారట...'''

ముక్కూ మొఖం తెలియని ఆయనపోతే నేనేం చేయాలో నాకర్థం కాలేదు. బహుశా

ఆమె ఒంటరిగా వుండివుండవచ్చు. నేను ఇప్పుడు వెళ్ళి బంధువుల నెవరినైనా పిలుచుకు రావాలేమో...

''నన్నేం చేయమంటారు?''

''ఒక్కసారి మీరు వస్తే బాగుంటుంది!''

కాదనలేని పరిస్థితి — వాళ్ళు తెలిసినవాళ్ళయినా, కాకపోయినా ఆ సమయంలో ఓ మనిషి సాయం తప్పనిసరి!

ఇంటికీ గేటుకీ తాళంవేసి వందడుగుల దూరంలోవున్న ఆ ఇంట్లో కాలుపెట్టాను

ఆ ప్రదేశమంతా నిశ్శబ్దంగా వుంది. లోపల యాభైఏళ్లకు పైబడ్డ మనిషి పడివున్నాడు. రెండు చేతులు క్రిందకు వాలి వున్నాయి. మెడ ఓ పక్కకు జరిగివున్నది.

''ఏమైంది అసలు?'' ఆమెవంకే చూస్తూ అడిగాను.

''పడుకుని వున్న ఆయన ఉన్నట్లుండి గుండెనొప్పి అన్నారు... మాత్రకావాలి అన్నారు... ఎక్కడున్నాయి— అంటుంటుండగానే గిలగిలా కొట్టుకుంటూ పడిపోయారు... మరుక్షణంలోనే ప్రాణం పోయింది.'' ఆ భయానక దృశ్యం ఆమె కంఠాన్ని నొక్కుతుండగా మాటలు తడబడుతున్నాయి.

''మీవాళ్ళెవ్వరూ లేరా ఇంక?'' భయం భయంగా చూస్తున్న ఆమెనే చూస్తూ అడిగాను.

''ఆయన వాళ్ళెవరూ లేరు అనుకుంటున్నాను'' తలవంచుకుని వంగినంగిగా అన్నది.

''అదేమిటి?''

ఆమె తలెత్తలేదు.

''ఇంకా ఇక్కడ చుట్టుపక్కల ఇళ్ళల్లో మీకు తెలిసినవాళ్లే లేరా?''

''ఇక్కడ ఆయనకు తెలిసినవాళ్లెవ్వరూ నాకు తెలియదు'' ఒక్క క్షణం ఊపిరి తీసుకోటానికి అన్నట్లుగా ఆగింది. ''ఆయనకు శ్వాస ఆగిపోవడంతో నాకు ఏమీ తోచని పరిస్థితి ఏర్పడింది... ఇంత పెద్ద ఇంటిలో నేను ఒక్కదాన్ని వుండిపోయాను... భయంతో ఉక్కిరిబిక్కిరి అవుతూ బయటకు వచ్చాను. ఎవ్వర్ని పిలవాలో నాకు అర్థం కాలేదు... పక్కనే ఉన్న మీ యింట్లో దీపం వెలుగుతుండడంతో మిమ్మల్ని పిలిచాను''.

నాకు చాలా వింతగా వున్నాయి ఆమె మాటలు. ''ఆయనకు తెలిసిన వాళ్లెవ్వరో మీకు

'నాకు జీవితం మీద విరక్తికలిగిందోయ్...'

'అయితే ఏం చేయాలనుకుంటున్నావ్...?'

'పెళ్లి'

'పెళ్లా... ఎవరికి?'

'నా ప్రియురాలికి'

మహర్షి, కొత్తగూడెం

తెలియకపోవడేమిటి?'' ఆమె కళ్లల్లోకి సూటిగా చూస్తూ అడిగాను.

నా ప్రశ్నకు ఆమె ముఖం తెల్లగా పాలిపోయింది. ఆమె పెదిమలు నోటి నుండి మాటల్ని వెలువరించ లేనట్లు వణుకుతున్నయి. చటుక్కున తలవంచుకున్నది.

''నేను ఈ రాత్రికి ఆయనకు ఆనందాన్ని అందివ్వడానికి వచ్చిన ఆడదాన్ని... అప్పుడప్పుడు ఆయన నన్ను ఇలా పిలుస్తుండడంతో ఆయనతో నాకు కొద్దిగా పరిచయం ఏర్పడిందిగాని... ఆయన వాళ్లెవ్వరో నాకు తెలియదు'' చటుక్కున వెనక్కు తిరిగి ముఖాన్ని గోడవైపు పెట్టుకుని నిలబడింది.

ఆమె కంఠం భయంతో జీరబోయింది.

నేను అవాక్కై అయ్యాను.

—ఇదెక్కడి నిజం?

అతడికి యాభై ఏళ్లకు పైబడి వుండవచ్చు. పెద్దవుద్యోగంలోనే వున్నట్లున్నాడు— హుందాగా ఉన్నాడు... మల్లెపువ్వులాంటి ధోవతిని లుంగీలా కట్టుకున్నాడు... తెల్లటిలాల్చీ.... మెళ్లో ఒక పక్కకు వ్రేలాడుతున్న బంగారు గొలుసు... ఆ వయస్సులోగూడా ఎక్కడా ఒక్క తెల్లవెంట్రుక లేని జుట్టు— రంగేసుకున్నాడేమోనని అనుమానం కలిగినా నిర్ధారించుకోలేకపోయాను.

నాకేం చేయాలో తోచలేదు...

చచ్చిన ఆ మనిషిని... చచ్చినట్లు బిగుసుకుపోయి గోడవైపుకు తిరిగి నిలబడివున్న ఈ ఆడమనిషిని మార్చి మార్చి చూస్తూ ఉండిపోయాను కొన్ని నిముషాల వరకు...

''ఏం చేద్దామంటారు ఇప్పుడు— అయితే!''

నేనే తరువాత మొట్టమొదటిసారిగా నోరు తెరిచింది.

''ఇంకెవరినైనా పిలుద్దామంటారా?'

'వాళ్లు వచ్చి మాత్రం ఏం చేస్తారు?'

'ఈయనకు తెలిసిన వాళ్లెవరైనా వాళ్లకు తెలిసి వుంటారేమోనని' అన్నాను.

'మీ యిష్టం! సరే అయితే...'' బయటకు అడుగువేస్తున్న వాడివల్లా ఆగి ''మీరొక్కరే వుండగలరా?' అన్నాను.

'నేనింతకంటే భయంకరమైన వాతావరణంలో పెరిగాను'

చటుక్కున అడుగులు బయటకు వేసేశాను— ఇక ఆమెతో మాట్లాడడం అనవసరం అన్నట్లుగా...

గేటు తీస్తుంటే ఓ ఆలోచన వచ్చి వెనక్కు తిరిగి మళ్లీ లోపలికి వెళ్లాను.

'టేబుల్ మీద డైరీ లాంటిది ఏమైనా వున్నదేమో చూడండి... ఫోను నెంబర్లుగాని... బంధువుల అడ్రసులుగాని దొరకవచ్చు'

ఆమె గోడపక్కనుచి టేబుల్ దగ్గరకు వెళ్లి చిందరవందరగా పడి వున్న పుస్తకాలను తీసి చూడసాగింది.

సహజంగా దొరకాలి... ప్రతి యింట్లోనూ అడ్రసులూ, ఫోను నెంబర్లు రాసి వున్న పుస్తకం వుండటం కద్దు!

'ఎక్కడ పని చేస్తూంటారు ఈయన?'

'ఏదో కంపెనీలో... నెలకు యిరవై రోజులు ఊళ్లమీదే తిరుగుతుంటారు'

'అవునూ— ఇంతకుముందుగూడా ఒకటి రెండుసార్లు ఇక్కడకు వచ్చినట్లు చెప్పారుగదా... అప్పుడు ఇంట్లో ఎవ్వరూ లేరా?' మీరు అని ఆమెను గౌరవించడం అనవసరమనిపించింది నాకాక్షణాన.

నామాట తీరు ఆమెను క్షణం విభ్రాంతి పరిచినా— ఒక్క క్షణం నా ముఖంలోకి చూచి తలవంచుకున్నది. పెదిమ కొరుక్కుంటూ 'ఊహూ... ఇంట్లో ఎవరైనా వుంటే నేను ఇక్కడికి వచ్చే అవకాశం వుండేది కాదేమో!' అన్నది బరువుగా.

'ఈయనగారి భార్యపిల్లలు వున్నారా?'

'వున్నారనే అనుకుంటాను!'

'నీ మూలకంగా వాళ్లు వెళ్లిపోలేదుగదా!'

చురకత్తిలా ఆమె నా వంక చూసింది. 'నా పరిచయం చెప్పాను గదా... నామూలకంగా వాళ్లను వదిలేసే పరిచయం ఆయనకూ నాకూ లేదు!' ఆమె నా మాటలకు బాధపడుతున్నట్లుగా ఆమె కంఠంలో జీర స్పష్టంగా వినపడింది.

నేను చిరునవ్వుతో గూడలెగరేసాను.

అయినా - వాళ్లలాంటి వాళ్లతో నాకెందుకు... అడ్రసుగాని, ఫోను నెంబరుగాని దొరికితే బయటకు వెళ్లి నలుగురికీ చెప్పి వాళ్లవాళ్లను పిలిపిస్తే సరిపోతుంది.

నన్ను నేను సంబాళించుకుంటూ, ''సారీ... డైరీ దొరికిందా?'' అన్నాను వెనక్కు తిరిగి.

ఆమె టేబుల్ మీద పుస్తకాల్ని, పక్కన అలమారలోని పుస్తకాలని విడదీసి చూస్తోంది.

రెండు నిముషాల భయంకర నిశ్శబ్దం.

''వీరిది ఏ ఊరో తెలుసా?''

'విజయవాడనుకుంటాను!'

'అది నీకెలా తెలుసు?' సూటిగా అడిగాను.

'నాకు ఆయనతో అక్కడే మొదటిసారి పరిచయం అయింది గనుక!' చాలా సహజంగా అన్నది.

రహస్యం తెలియనంతవరకూ దోబూచులాడడం సహజం. ఒకసారి బయటపడింతర్వాత ఇంకా దాచేటందుకేమున్నది?

'ఐ.సి'

'ఇదుగోనండి... ఈ డైరీ చూడండి! చాలా ఎడ్రసులున్నట్లున్నాయి' అన్నది ఓ చిన్న పుస్తకం నాచేతికిస్తూ.

అది ఈ సంవత్సరపు డైరీ...

ఆత్రంగా పేజీలు తిప్పుతుంటే మొదటి చిరునామా మీదే నా దృష్టి కదలకుండా ఆగిపోయింది. సత్యనారాయణపురం, విజయవాడ అడ్రసు ఆర్.సుగుణ పేరు మీద వున్నది. ఫోను నెంబరుగూడా వున్నది. మొదటి పేజీ తిప్పి రామ్మూర్తి ఇంటిపేరు చూశాను. ఆర్ అవే వున్నది.

ఇంకేవో అడ్రసులున్నాయిగాని— ఫోను నెంబరు ఆమెది మాత్రమే వుండడంతో... ఆమెకే ఫోను చేయడం అన్నివిధాలా మంచిదనిపించింది. ఆఫీసు నెంబర్లున్నా— ఈ అర్ధరాత్రి పూట వాటితో అంతలాభం వుండకపోవచ్చు.

ఆమె అతగాడి భార్య అయివుండవచ్చు— కాదూ— ఫోనునెంబరిల్లా రాసుకున్నాడూ అంటే చాలా దగ్గర మనిషి అయినా అయివుండవచ్చు... ఆమె చెబుతుంది మిగతా వివరాలన్నీ.

''ఇక్కడ ఫోను ఎవరింట్లోనైనా వున్నదా

పనికొస్తుందని...

'అదమిటే శశీ! నా పెళ్లి రోజుకు ఓ 'స్క్రూ డ్రైవర్' ప్రజెంట్ చేశావు!' ఆశ్చర్యంగా అడిగింది ప్రమీల.

'ఏమీ లేదు! మీ ఆయనకు కాస్త 'స్క్రూలూజ్' అని నువ్వే చెప్పావు గదే! పనికొస్తుందని...' కారణం చెప్పింది శశి.

రాయవరపు రవి

'తెలియదు'

—ఇక ఆమెను ఏ విషయమూ అడగడం అనవసరమనిపించింది. బయటకు వచ్చాము.

పండు వెన్నెల. ఇళ్లన్నీ— చలికి దుప్పట్లు కప్పుకొని ముడుచుకుపడుకున్న మనుష్యుల్లా అలికిడి లేకుండా వున్నాయి. టెలిఫోన్ స్తంభాలన్నీ చూచాను. ఆ ప్రదేశంలో కొన్ని ఇళ్లలో ఫోన్లు ఉన్నయ్యనే విషయం నాకు కాస్త ధైర్యాన్నిచ్చింది.

పదిళ్ల అవతల ఒక యింట్లో దీపాలు వెలుగుతుంటే అటువైపు నడిచాను. ఆ యింట్లో ఫోనుగూడా ఉన్నది. అంతేగాదు— నాకు పెద్ద రిలీఫ్ ఇస్తున్నట్లుగా ఆ యింట్లోనుంచి మాటలు గూడా వినబడుతున్నాయి.

దగ్గరకువేసివున్న గేటు తీసుకుని లోపలికి వెళ్లి తలుపుమీద చిన్నగా కొట్టాను.

'ఏమండీ?'

'ఎవరు?'

చిన్నగా తలుపులు తెరుచుకున్నాయి. లుంగీ కట్టుకుని, పొడుగు చేతుల చొక్కామీద ఆఫ్ స్వెట్టర్ వేసుకున్న మనిషి సగం తెరిచిన తలుపు వెనుక నిలబడి 'ఎవరు?' అన్నాడు మళ్లీ.

వాళ్లు కూర్చొని పేకాడుతున్నట్లుగా అర్ధమయింది. మందుకొడుతున్నా కొడుతుండవచ్చు. గదంతా సిగరెట్లు తగలేస్తున్నందుకు నిదర్శనంగా పొగ ఘుప్పుమంటోంది.

'క్షమించాలి... ఆ చివర ఇంట్లో వుంటాను నేను... అర్జంటుగా ఓ ఫోను చేయాలి... బహుశ ఆయన తెలుసేమో గూడా మీకు... రామూర్తిగారు పోయారు' ఆయన వంకే చూస్తూ.

'ఏ రామ్మూర్తిగారు?' ఆయన కళ్లుచికిలించాడు ఆలోచిస్తున్నట్లుగా.

నా మాటలు వింటూనే ఆయన వెనుకగా నాలుగు తలకాయ లు చేరాయి.

'అదుగోండి... ఆ పడమరవైపు లైటు లైటు వెలుగుతున్నది చూడండి... ఆ యింట్లో వారు'

అందరూ బయటికువచ్చారు.

చివరగా వచ్చిన లావుపాటి ఆయన ''ఓహో! ఆ పెద్దమనిషా... ఏమైందిటా... పచ్చాడాపాపం!' అన్నాడు నవ్వుతూ.

నాకు ఆశ్చర్యం కలిగించింది ఆ మాట తీరు. మనిషిమీద గౌరవం అతగాడి నడత మీదే ఆధారపడివుంటుంది.

'ఏమైందో తెలియదండి... ఎవరో ఆడమనిషి మాత్రం వున్నది'

'ఆమె భార్యమాత్రం కాదు... రోజుకో ఆడదాన్ని తెచ్చుకునే అతగాడు చస్తే పట్టేందుకు మనుష్యులుగూడా దొరకరు పాపం... రోగ్... మన కాలనీలో చెడ్డపేరు తెస్తున్నాడు. ఆ ఇంటాయన నోట్లో నాలిక లేని మనిషి... లక్షసార్లు చెప్పను... వాడి చేత ఖాళీ చేయించవయ్యా బాబూ అని... వింటేనా?'

'సరే! ఎలాంటి వాడయినా... ఇప్పుడు పోయాడు... ఏం చేయాలో అర్ధంగాక ఇలా వచ్చాను.''

'మీకెలా తెలుసువాడు?' అతడే అన్నాడు.

'నాకూ తెలియదండి... వారం రోజుల క్రితమే ఆ పక్కింట్లో దిగాను నేను...'

క్షణం నిశ్శబ్దం.

ఎవరికివాళ్లు ఒకళ్లముఖాల్లోకి ఒకళ్లు చూసుకుంటున్నారు.

'ఇప్పుడేం చేద్దామంటారు?' లుంగీమీద స్వెట్టర్ వేసుకున్న పెద్దమనిషే మొట్టమొదటిసారిగా ఆ నిశ్శబ్దానికి కొరివి పెడుతున్నట్లుగా అన్నాడు.

'ఆయన డైరీలో ఒక ఫోను నెంబరు దొరికింది... ఫోను చేసి చెబితే ఆయన తాలూకు మనుష్యులు ఎవరైనా వస్తారేమోనని అనుకుంటున్నాను' నేను చిన్నగా అన్నాను.

'చచ్చిగీ పెట్టుకున్నా ఎవ్వరూ వస్తారని నేననుకోను... అయినా ప్రయత్నిద్దాం పట్టండి!' మొదటతనే అన్నాడు.

లోపలకు వెళ్లాం అంతా. డైరీలో నెంబరు తిప్పి 'విజయవాడ' అన్నాను. ఎస్టిడి కోడ్ నెంబరు చూచి డయల్ చేస్తూ 'ఈలాంటి వెధవ వార్తను నేనైతే చెప్పలేను... మీరే చెప్పండి' అన్నాడు పాన్‌తో గారపట్టిన పళ్లన్నీ బయట పెట్టే నవ్వుతో అతడు.

రిసీవర్‌ని అందుకున్నాను మాట్లాడకుండా. అర్ధరాత్రి అవ్వటంతో మొదటి ప్రయత్నంలోనే నెంబరు దొరికింది. అయిదు నిముషాల తరువాతగాని అటువైపు ఫోను ఎత్తలేదు.

'నేను హైదరాబాద్ నుండి మాట్లాడుతున్నానండి... సుగుణగారు కావాలి''

'నేనే సుగుణను... మీరెవ్వరూ?'

'మీకు రామూర్తిగారు తెలుసా?'

'ఆ!'

'ఆయన మీకు బంధువులా?'

ఒక్క క్షణం నిశ్శబ్దం తరువాత, 'అవును' అన్నమాట వినబడింది.

''మీకో దుర్వార్త తెలియబరచటానికి విచారంగా వున్నది' నాకు నిజంగానే అలాంటి వార్త చెప్పటానికి బాధగా వున్నది.

'చెప్పండి... యాక్సిడెంట్ అయిందా? లేకపోతే ఎవరైనా తన్నారా? చచ్చిపోయాడా?' చాలా కరుకుగా వున్నది ఆ కంఠం.

నాకు క్షణం ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. తడబడ్డాను ఆమె అడిగిన ప్రశ్నలకు.

'ఆయన పోయారు'

'థాంక్ గాడ్! కాళ్లూ చేతులు విరిగాయి... వచ్చి ఆసుపత్రిలో సేవ చేయండి అంటారేమోననుకున్నాను'

నాకు చాలా అసహ్యమేసింది ఆ మాట తీరు... ఆమె ఎవ్వరైనా అవ్వచ్చు... చచ్చినమనిషి ఎంత నికృష్టుడైనా అవ్వవచ్చు... అతగాడి చావు కబురుకు అలాంటి ప్రతిస్పందన వస్తుందని— అందునా ఓ స్త్రీమండి ఊహించలేకపోతున్నాను...

నాకు నోట మాట పెగల్లేదు.

''ఇప్పుడు నన్నేం చేయమంటారు?'' అన్నది విసురుగా— అవతలి ఆ మహాతల్లి.

'మీరెవ్వరు చెప్పనే లేదు!'

'మీరు అడగలేదు... నేను చెప్పలేదు... లోకం దృష్టిలో ఆయనకు నేనే భార్యను'

''ఏసీ''

''ఫోను పెట్టేస్తున్నాను''

''మీరు వస్తున్నారా అయితే?''

''వెధవది మెళ్లో పసుపుతాడు త్రెంపుకు నేటందుకు నేను అంత దూరంపడల్లా రావాలా... ఇక్కడే కృష్ణవడ్డున నేనా పనిని చేసుకోగలనులెండి... మీలాంటి మిత్రుల అండ ఆయనకు వుండగా— తాళి కట్టిన భార్య బ్రతికివున్నాళ్లు అవసరం లేకపోయింది— చచ్చింతరువాత ఇంకెందుకు?''

నా ముఖాన ఫట్‌మని కొట్టినట్లుగా ఫోను క్రెడిల్ మీద పడేసిన శబ్దమయింది.

నా పరిస్థితికి నేను కృంగిపోయాను. ఆమె తన భర్తను తూలనాడిన మాట వాస్తవమేగాని — అలాంటి భర్తకు నన్ను మిత్రుడిగా భావించి నన్నూ దూషించడం నా మనస్సుకు చాలా కష్టాన్ని కలిగించింది.

రొంపిలో తలపెట్టాను. బొప్పికట్టలే ఫరవాలేదుగాని— పచ్చడి అయ్యేలావున్నది.

ఫోను పెట్టేశాను.

''పాపం ఏమంటోంది ఆమె'' స్వెట్టర్ ఆయన అడిగాడు.

''రానని ఖచ్చితంగా చెప్పింది'' నాన్నడం నాకిష్టంలేదు అన్నట్లుగా నేనూ సూటిగా చెప్పేశాను.

''సరైన నిర్ణయమే తీసుకున్నదన్నమాట... ఎక్కడ వస్తానంటుందోనని నేను భయపడి చచ్చాను'' అన్నాడు పీలగా ఆరడుగుల పొడుగున్న ఒకాయన.

నేను విచిత్రంగా అతడివంక చూశాను.

''ఆమె వస్తే మీకు దేనికంత్రీ భయం?''

''భయం అంటే భయంకాదు... అలాంటి దరిద్రుడి భార్యగూడా భర్త వచ్చాడని ఏడిస్తే ఈ దేశం ఎటు పయనిస్తున్నదో అని నా భయం' అన్నాడు ఎగతాళిగా నవ్వుతూ.

''డైరీలో ఇంకో రెండు మూడు నెంబర్లున్నాయి... చేద్దామంటారా?'' నేను మాట మారుస్తున్నట్లుగా అన్నాను.

ఒక్క క్షణం నిశ్శబ్దం తరువాత 'నాకయితే ఆతడితో పరిచయం లేదుకాని— భార్యేరానన్నప్పుడు... అర్ధరాత్రప్పుడు ఈ శుభవార్తతో ఎవ్వరికీ ఫోను చేసినా వాళ్లకు మద్దెలదరువులాగానే వుంటుంది. పొద్దున చేద్దాంలేండి'' నెమ్మదిగా అన్నాడు స్వెట్టర్ ఆయన.

''ఒకే''

మళ్లీ కొద్ది క్షణాలు నిశ్శబ్దం... ఎవరైనా నాతోవస్తే బాగుండు... నాకు మరీ కొత్త ప్రదేశం... అంతా కొత్త మనుష్యులు... కాని రమ్మనమంటే మీదపడి పీకుతారేమోనని భయం మనస్సును పీకుతోంది.

చూద్దాం ''నేను వస్తానుమని'' అన్నాను.

''మమ్మల్ని ఎవరినైనా రమ్మనమంటారా

''వస్తే మంచిదే... నాకూ ఏమీ తోచడం లేదు... ఇప్పుడు వంటిగంట దాటుతున్నది... నాలుగయిదు గంటలు ఆ శవ జాగరణ చేసి ఆయనకు కావల్సిన వాళ్లనెవరినైనా పిలిచి అప్పగిస్తే బాధ్యత తీరిపోతుందనుకుంటాను'' చిన్నగా అన్నాను ఆయన మాటలకు కొత్త ఊపిరి పీల్చుకుంటూ.

''ఏమిరా సన్నాసులూ! ఈ ముక్క నేను కొని ఆ వరండాలోనే పడివుంటే సరిపోతుందేమో... అటు ఆ శవానికి కాపలా వున్నట్లు వుంటుంది— ఇటు మనకు కాలక్షేపమూ అవుతుంది... ఆపైన మాస్టారికి ధైర్యంగానూ వుంటుంది'' అన్నాడు స్వెట్టర్ ఆయన.

''ఒ.కె. ఒ.కె''

దీపాలు ఆరినాయి. ఇంటికి తాళం పడింది. అంతమందిమీ గుంపుగా రామూర్తి ఇంటిగేటు తీసుకొని వరండాలోకి వెళ్లాం.

తలుపుపక్కగా తలవంచుకుని ఆ స్త్రీ కూర్చుని వున్నది.

''ఇదుగోపిల్లా! వరండాలో చాపేసి నాలు గ్లాసులతో నీళ్లు పెట్టు... అవును నువ్వు పక్కమండగానే పోయాడా? శవాన్ని ముట్టుకుంటే మాత్రం నీళ్లు తేబోకు... అదేదో మేం చూసుకుంటాం గాని ఓ చాప పడేయ్!'' ఆరడుగుల పీలమనిషి అన్నాడు. అతడి కంఠంలో ఎగతాళి స్పష్టంగా కనిపిస్తున్నది. అతను కళ్లార్పకుండా ఆమెనే చూస్తున్నాడు. 'అవునూ నువ్వూ ఓ చేయి వేస్తావేమిటే... మువ్వాడతానంటే మాత్రం లోపల కూర్చుందాం'

ఆమె అయోమయంగా అతడేమన్నాడో గూడా అర్థం గానట్లుగా వాళ్లవంక వెర్రిచూపులు ఛూస్తుంటే నా మనస్సు చివుక్కుమన్నది.

ఆమె ఎన్ని కష్టాలు పడుతూ ఈ కక్కుర్తి పనికి ఒప్పుకున్నదో?

''నేను తెస్తానులెండి మంచినీళ్లు... మీ

అడిగి చెప్తా!

'అన్ని పనులకి మా ఆవిడ్ని అడిగి చెప్తానంటావు!' నీకు స్వతంత్రత లేదా!' అడిగాడు రమేష్.

ఏమో! మా ఆవిడ్ని అడిగిచెప్తా!' అన్నాడు కాంతాదాస్.

రాయవరపు రవి,
రామాయంపేట

ఉదయం వారపత్రిక

రుండండి'' నేను లోపలకు అడుగు వేశాను.

''ఇదుగో విన్నే 'ఏవూరు నీది?'

ఆమె మాట్లాడలేదు. గోడవైపు తలతిప్పుకు నిల్చున్నది.

'అంతపిగ్గు పడేదానివి రోజుకొకడితో ఎలా పోతావ్... మేమూ మొగవాళ్లమేలే. కాస్త ఇటు తిరిగి అడిగిన దానికి సమాధానం చెప్పు'

'అయినా నువ్వెందుకమ్మాయి ఇంకా ఇక్కడ... ఏ పోలీసులో వచ్చారంటే అదో గోల'

'అర్ధరాత్రిపూట ఒంటరిగా ఎక్కడికి వెళుతుందిలేరా?'

పెద్దనవ్వు.

''వాళ్లకు రాత్రి భయాలుండవ్‌లేవోయ్''

గాజుగ్లాసులు పగిలినట్లుగా ఘొల్లుమన్న నవ్వులు.

ఆమె చటుక్కున మరకత్తిలా వాళ్లవైపుకు ఒక్కసారి చూసి రామూర్తి శవం పక్కనే పడివున్న దుప్పటి తీసుకొని— ఈ ప్రపంచాన్ని చూడలేనట్లుగా ఓ మూలకుపోయి ముసుగేసుకున్నట్లుగా కప్పుకుని ముదుమకు కూర్చున్నది.

నాకు పరమ అసహ్యమేసింది వాళ్లను చూస్తుంటే. వాళ్లు పెద్దమనుష్యులు. చచ్చిన రామ్మూర్తి లోకం దృష్టిలో పరమ దౌర్భాగ్యుడు. బతికున్న వీళ్లు ఈ సభ్యసమాజంలో భాగస్వాములు... వాళ్ల పెళ్ళాలు వాళ్లు చేసే వెధవ పనులకు వాళ్లను కాదనలేదుకాబట్టే వాళ్లు ఛాతి విరుచుకుని రోడ్డుమీద తిరుగుతున్నారు.

వాళ్లను తోడుగా పిలిచి నేను ఎంత తప్పు చేశానో నాకు ఆ క్షణాన అర్థమయింది. వాళ్లు నాకు తోడురాలేదు. శవానికి కాపలా కాయడానికి రాలేదు. ఆడమ్మాయిని చూడడానికి వచ్చారు. ఆ అమ్మాయితో మాటలు కలపటానికి వచ్చారు. ఆ అమ్మాయిని ఏడిపించి ఆనందించడానికి వచ్చారు.

వాళ్లను బయటకు గెంటి తలుపులు వేద్దామా అన్నంత కోపమొచ్చింది. ఫ్రిజ్‌లో మంచి మంచినీళ్ల సీసా యిస్తూ నాలోని కోపాన్ని నేను నిగ్రహించుకో ప్రయత్నిస్తున్నాను.

నేనేమైనా అని వాళ్లను వెళ్లమంటే ''ఏం బాబూ! పిల్ల బాగున్నదిగదా అని మమ్మల్ని వెళ్లగొడుతున్నావా?' అని అన్నా అనేటంత నీచస్థితికి దిగజారేటంతటివాళ్లు వాళ్లు. ''ఒ.కె. ఒ.కె. ఇవాల్టికి వదిలెయ్... పక్కన శవమున్నది గదా!'' అని డోకొచ్చేలా మాట్లాడినా మాట్లాడవచ్చు.

బయట చాపవేశాను. ట్యూబ్‌లైట్ వేశాను. రెండు సీసాలతో చల్లటినీళ్లు పెట్టాను.

''మీరూ పేకా వేస్తారా మాస్టారు...''

''నాకు చేతకాదండి''

''అయ్యొయ్యో! ఏం మనుషులండీ మీరు... పేకాట చేతగాకుండా జీవితాన్ని ఎలా ఈదుకొస్తారనండీ బాబు!''

''పోనీలెండీ... నా దురదృష్టం అనుకుంటాను'' తిన్నగా అన్నాను వాళ్ల మాటలకు లోలోన అసహ్యించుకుంటూ ''పెద్దవారు మీరొక్కమాట చెప్పాలి''

స్వెట్టర్ ఆయన వంక చూస్తూ ''శవం తలవైపు దీపం పెట్టమంటారా?''

''ఆ... ఆ... ఏమున్నా లేకపోయినా మీసాలకు సంపెంగనూనన్నట్లు ఎలాంటి శవమైనా మన సంస్కృతి సాంప్రదాయాలను మట్టి గలపలేంకదా. ముందు ఆ మంచంమీద నుంచి క్రిందకు చేర్చండి. దీపం పెట్టండి. ప్రమిదలో ఇంత నూనెపోసి వత్తివేసి వెలిగించండి. చేతనయితే— కాలివేళ్లకు, చేతివేళ్లకు ఇంత గుడ్డపీలిక తీసుకొని కట్టివేయండి''

నేను లోపలకు వచ్చేశాను.

వెనుక గదిలో దేవుడి ఫోటోలు వున్నాయి. అక్కడే కుందీ వత్తులు గూడా వున్నాయి. సీసాలో నూనె వున్నది. రెండు వత్తులు కలిపివేసి ఇంతనూనె పోసి దీపం వెలిగించాను.

శవాన్ని మంచంమీద నుంచి ఎత్తుతుంటే ఆమె లేచి సాయం పట్టింది నేను వద్దంటున్నా వినకుండా. బయటవాళ్లను పిలుద్దామని నాలిక చివరిదాకా వచ్చింది కాని— వాళ్ల కారుకూతలు వినలేక వద్దన్నట్లుగా నోరు నొక్కేసుకున్నాను.

'ఆవిడవస్తానన్నదా?' చిన్నగా లోతైన బావిలోనుంచి అన్నట్లుగా అన్నది. ఆమె కంఠం అవమానపు దుఃఖంతో తడిసి ముద్దయి వున్నది.

'రానన్నది'

'ఏమిటట?'

'తనకు సంబంధంలేదన్నది'

క్షణం భయంకరమైన నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దంలోకి ఆమె గుండెల్లోనుండి ఓ దీర్ఘ నిశ్వాసం...

'పోనీలెండి... నాకు కొడుకున్నాడు... ఈయన వాడికి తండ్రి కాకపోయినా నేను కొరివి పెట్టమంటే పెడ్తాడు' చాలా చిన్నగా అన్నా ఆమె ఆ మాటలు నాగుండెల్లో లోతుగా గుచ్చుకున్నాయి.

ఘంధిలో దీపం శవం తల దగ్గర వెలుగుతున్నది.

రెండు నిముషాలు 'ఏదో తెలియని మైకంలో ఆమె మాటల్నే మననం చేసుకుంటూ ఆ శవం తలపక్కన దీపం దగ్గర కూర్చుండిపోయాను.

''గుడ్డపీలికలు దొరికితే బాగుండు కాళ్లకూ, చేతులకూ కట్టివేయవచ్చు''

'నేను చూస్తానుండండి' ఆమె లేచింది.

నేను లేచి టేబుల్ మీద పెట్టిన ఆ డసులున్న డైరీని తీసుకొని మరోసారి తిరగవేయసాగాను. ఈ వూళ్లో ఈయనగారికి తెలిసిన వాళ్లగాని, బంధువులుగానీ వుంటే బాగుండు పిల్చి వస్తే నాకీ బాధ్యతలు తప్పుతాయి... అవమానాలు, అభాండాలు తప్పుతాయి... మనఃక్లేశం తప్పుతుంది.

ఆ డైరీలోని ఓ పేజీలో నాకళ్లు సూటిగా చూపుల్ని కేంద్రీకరించి కదలకుండా నిలిచిపోయాయి.

'ఉన్నత భావాలతో పెరిగిన నేను లంచగొండినయ్యాను... మీదపడుతున్న కొత్త మనుష్యులకు త్రాగుబోతునయ్యాను... వ్యభిచారినయ్యాను...

అన్నిటికీ మూలం—?

ఇంకెవ్వరూ?

అందుకే—

ఎంతకీ ధనార్తి తీరని

ఆలి కన్నా

పిడికెడు రూకలకు తృప్తిపడే

వెలయాలు మిన్న...

> ### విన్నాడు!
>
> 'మొన్న పెళ్లిచూపుల్లో ఏం పాటపాడావే!' అడిగింది మల్లి.
>
> 'జనగణ మన' పాడేనే'
>
> 'అలాగా! అబ్బాయి శ్రద్ధగా విన్నాడా?'
>
> 'ఓ లేచి సెల్యూట్ చేసి నిలబడి మరీ... విన్నాడు!' చెప్పింది లల్లి.